# కనువిప్పు!

రచన : శ్రీ మంతెన సూర్యనారాయణరాజు



(రచయిత)

'ఏవండోయ్ ఎక్కౌంటెంట్ గారూ! మీకోసం కోమలిగారు వచ్చారు' అన్నాడు రాజారావు.

ఎక్కౌంటెంట్ మూర్తి స్కేవింజర్ కృష్ణమూర్తిని పిల్చి 'ఇదిగో కృష్ణమూర్తీ! కుర్చీ యిలా తెచ్చి వెయ్యి. ఆ రాజారావుగారు చెప్పి నావిడను నా దగ్గరకు పంపించు' అన్నాడు.

కృష్ణమూర్తి కుర్చీ తెచ్చి మూర్తి టేబుల్ముందు వేసాడు. కోమల్ని రమ్మనమని చెప్పాడు. ఆమె వయ్యారంగా అక్కడికొస్తూ మూర్తి చూపించిన కుర్చీలో కూర్చుంది. మూర్తి మళ్ళీ బెల్ నొక్కితే కృష్ణమూర్తి ప్రత్యక్షమయ్యాడు.

'ఏం తీసుకుంటారు మేడమ్! పాపం బాగా ఎండన బడొచ్చారు. లిమ్కా, బాజల్, కిస్మత్' అంటూ చదివాడు వినయంగా అకౌంటెంట్ మూర్తి.

'ఏదో ఒకటి తెప్పిందురూ! అయినా మిమ్మల్ని నమ్మకూడదు. మొన్న మా ఇంటికి వస్తానని చెప్పి హేండిచ్చారు' ఆమె మాట పూర్తికాకుండానే పైటకొంగు ప్రక్కకు జారిపోయింది. కోమలి అందచందాల్ని చూసేటప్పటికి మూర్తికి మతిపోయింది. పైట జాగ్రత్తగా సర్దుకుంది. సిల్కుచీరె మోపైట ఒక పట్టాన నిలబడటంలేదు.

'రెండు లిమ్కాలు తీసుకురా!' అంటూ ఐదు నోటు యిచ్చాడు. అతను వెళ్ళగానే మూర్తి కోమలితో 'అడగటం మరిచిపోయాను. కార్లో వచ్చారా?' అన్నాడు అబగా.

'లేదండీ! పని అర్జంటై టాక్సీలో వచ్చాను' అంది నేలచూపులు చూస్తూ కోమలి.

'ఇంతకీ మళ్ళీ మా బ్యాంకుతో మీకేం పనిబడిందండీ' అంటూ ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగాడు.

కోమలి తన కుడికాలి బొటనవ్రేలుతో అతని కాలిమీద గీస్తూ పదేపదే పైట సర్దుకుంటూ "కాస్త యిబ్బందిమీదికొచ్చింది. అర్జెంటుగా యాభైవేలు కావలసి వచ్చింది. నా నగలుమీద లోన్ యిప్పించాలి. ఇందాకా ఫోన్ చేస్తే మీ మేనేజర్గా రివ్వాళ సెలవని, మీరు ప్యాటీలో వున్నారని క్యాషియర్గారు చెప్తే గంపెడాశతో వచ్చా" అంది చక్రాల్లా కళ్ళు తిప్పుతూ. మూర్తి వెంటనే గోల్డ్ లోన్ ఫారాలు తెప్పించాడు. వ్రాతకోతల తతంగం తానే కానిచ్చాడు. ఈ లోగా డ్రింక్స్ వస్తే ఆమెకోటి అందించి తానోటి తీసుకుని తాగుతూ 'నాలుగు రోజుల క్రితమే ఐదువేలు తీసికెళ్ళారుగా! సారీ! ఇలా అడుగుతున్నందుకు మరోలా అనుకోకండి. వెంటనే అంత అవసరం మళ్ళీ వచ్చిందంటే ఏదో పర్చేస్ చేస్తున్నారని అనుకుంటున్నా' అన్నాడు.

'మొత్తానికి మీ బ్యాంకు బుద్ధి పోనిచ్చుకున్నారు గాదు. మీలాగే మాకూ బోలెడన్ని అవసరాలుంటాయి. అన్నట్టు బంగారం తనిఖీ చేయించాలిగా వీరబ్రహ్మాచార్యులుగారిని పిలిపిస్తారా' అంటూ తాను తెచ్చిన నగల పేకెట్ విప్పింది కోమలి.

'ఆయన లేడనుకోండి. నేనే పూచీపడి యిప్పిస్తాలెండి' అంటూ వాటిని తీసికెళ్ళి త్రాసులోవేసి తూచి సంచిలో పెట్టి పర్టిక్యులర్స్ నోటుచేసి టోకేన్ ఆమెకిస్తూ స్టాంపుమీద సంతకం పెట్టించుకున్నాడు. ఆమె ఆనందంగా విష్చేసింది మూర్తిని. అతను వెంటనే 'నంబర్ పిలవగానే వెళ్ళి కేష్ తీసుకోండి' అంటూ తన పనిలో మునిగిపోయాడు.

కష్టమర్లు ఎక్కువగా లేకపోవడంతో మూర్తిగారి పరసనల్ ఇంట్రెస్టు కారణంగా టోకెన్ తీసుకుని క్యాషియర్ ఐదు నిమిషాల్లో ఏభైవేలకు సరిపడే పదివేల కట్టలు ఐదు

అందించాడు. అతనికి థాంక్స్ చెప్పి మూర్తి దగ్గరకొచ్చి కూర్చోకుండానే కోరచూపు చూస్తూ 'మీకు చాలా శ్రమిచ్చాను. బంగారాన్ని టెస్టు చేయించకుండా తీసుకున్నారు. మరి మీకు ఏమైనా ఇబ్బందిగాని కలిగితే కొంప మునుగుతుందేమో చూసుకున్నారు గాదు' అంది.

'మా పార్టీలో పరువుగల మీలాంటివారిని మేమెప్పుడూ నమ్ముతాం' అంటూ ఆమెను మాట్లాడనివ్వకుండా థ్రిల్ చేసాడు.

కోమలి మరోసారి అతనికి థాంక్స్ చెప్పి వెళ్తూ వెళ్తూ ఓ ఓరచూపు చూసి 'సాయంకాలం మా యింటికి రండి! అన్నట్టు మీ రొచ్చేముందు ఒకసారి ఫోన్‌చేసి మరీరండి!' అంటూ వేగంగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

అలాగే అన్నట్టు తల వూపాడు మూర్తి. చాలాసేపు ఆమె వెళ్ళినవైపు చూస్తూ వుండిపోయాడు.

X X X

భార్యా పిల్లల్ని విస్మరించి వరుసగా వారం రోజులు కోమలి శృంగార పాశాల్లో యిరుక్కుపోయాడు. ఎకౌంటెంట్ మూర్తి. ఒకరోజు అతని భార్య బ్యాంకుకే బయలుదేరి వచ్చేసింది. రగడ చెయ్యబోతే ప్రక్కకు పిల్చి నచ్చజెప్పి బ్రతిమాలి ఇంటికి పంపించేసాడు. ఆనాటినుండి పెళ్ళాం బిడ్డల్ని చూసుకుంటూ మధ్య మధ్య తన శృంగార దేవతయైన కోమలితో కోర్కెలు తీర్చుకుంటూ కాలంగడుపుకొస్తున్నాడు అతను.

ఉన్నట్టుండి బ్యాంకు హెడ్డాఫీసునుంచి మూర్తి పనిచేసే బ్యాంకు శాఖను ఇన్‌స్పెక్షన్ చేయడానికి సుపీరియర్స్ వచ్చారు. అతను కోమలి కిప్పించిన నగలు అనుమానం వచ్చి టెస్టు చేయిస్తే అవి గిల్టునగలని ప్రాథమిక పరీక్షలోనే తేలిపోయింది. ఒక్కటా రెండా ఏభై వేల రూపాయలు. మూర్తికి ఉద్యోగం ఊడటమా యాభై వేలూ వడ్డీతో బాటు కట్టడమా అనే సంకట పరిస్థితి ఏర్పడింది. భార్య తాలూకు అత్తవారిచ్చిన పొలం అమ్మి సొమ్ముకట్టి అతి రహస్యంగా పరువు కాపాడుకున్నాడు. పరువు పోలేదుగాని కోమలి చేసిన పని దగా అని అతనికి జ్ఞానోపదేశం అయ్యింది.

ఇన్‌స్పెక్షన్ పూర్తయ్యాక కోమలి ఇంటికి వెళ్ళి తాడో పేడో తేల్చుకోవాలని బయలుదేరాడు మూర్తి. తీరా ఆ యింట్లో గడప తొక్కగానే తెలిసిన విషయం ఆమె ఒక ఘరానా వేశ్య అని, ఇలా అనేకమందిని మోసం చేసిందని. ఆమెకు కారుగాని, ఇల్లుగాని ఏమీ లేవని. ఒకవేళ వాటి మీద తిరిగినా అవి ఆమె దగ్గరకొస్తున్న విటులవేనని తెలిసి నెత్తీ నోరూ బాదుకున్నాడు. నాలుగు రోజుల క్రితమే ఇంటి అద్దె మూడు నెలలదీ ఎగగొట్టి రాత్రికి రాత్రే ఎక్కడికో చెక్కేసినట్లుగా ఆ యింటి యజమాని నెత్తిమీద తెల్లని టవలు వేసుకుని ఏడుస్తూ మరీచెప్పాడు. ఆమె జాడ ఫోన్‌లోనే పోలీసులతో 'ఆచూకి ఏమైనా తెలిసిందా' అని అడగటం విని గిరుక్కున తిరుగుముఖం పట్టాడు అకౌంటెంటు మూర్తి.

'కథాంజలి' స్వర్ణోత్సవ సంచికకు మా శుభాకాంక్షలు :

TRADEMARK Geneva TIRUPUR 638602

Regd. No.
A 29259/80

మీ సంతృప్తికి....

మేము తయారిస్తున్న ప్రత్యేకమైన రకాలు !!

- మ్యూసిక్ ఫైన్
- జెనీవా ఫైన్
- పాయల్ ఫైన్
- కూల్ టెక్స్ ఫైన్
- షోల ఫైన్
- వైరెట్ ఫైన్

—: తయారించువారు :—

Phone : 22891

GENEVA KNITTERS, Stans Road 1st Street, TIRUPUR-638 602